మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 07-12-2025 | సంపుటి : 14 | సంచిక :181 | పేజీలు :8 | వెల : 3 రూ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RangaReddy | Sunday | 07-12-2025 | Volume :14 | Issue:181 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## భట్టి విక్రమార్కతో చిరంజీవి, నాగార్జున కీలక భేటీ



హైదరాబాద్, డిసెంబర్ 06 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో సినీ నటులు చిరంజీవి, నాగార్జున లతో పాటు పలువురు ప్రముఖులు ఇవాళ (శనివారం) ప్రజాభవన్‌లో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై భట్టితో చర్చించారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానించారు భట్టి విక్రమార్క. తప్పకుండా వస్తామని చిరంజీవి, నాగార్జున చెప్పినట్లు తెలుస్తోంది. అనంతరం మీడియాతో మాట్లాడారు భట్టి విక్రమార్క.

తెలంగాణ రైజింగ్ సమ్మిట్ అనేది ఒక ఎకనామిక్ సమ్మిట్ అని వివరించారు. ఫ్యూచర్ సిటీలో ఈ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ అంత కలిసి కూర్చొని విజన్ డాక్యుమెంట్ రూపొందించామని ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని వెల్లడించారు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 1:30 నిమిషాలకు ఈ సమ్మిట్ ప్రారంభమవుతుందని తెలిపారు.

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో వివిధ దేశాల నుంచి వచ్చే ప్రముఖ ఎకానమిస్ట్‌లు ప్రసంగిస్తారని తెలిపారు. అలాగే తనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం అనేక ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సెషన్స్ ఉంటాయని వివరించారు. ఆయా డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన కార్యక్రమాలను మంత్రులు చూసుకుంటారని చెప్పుకొచ్చారు.

ఈ సమ్మిట్‌లో అనేక మంది ఎక్స్‌పర్ట్స్ పాల్గొంటారని వివరించారు. 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు క్లోజింగ్ సెర్మనీ ఉంటుందని తెలిపారు. ఈ సెర్మనీలో ఎవరెవరు పాల్గొంటారనే విషయాన్ని ఓ ప్రకటన ద్వారా మళ్లీ తెలియచేస్తామని తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 డెలిగేట్స్ వస్తున్నారని వివరించారు. అమెరికా నుంచే 46మంది ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. స్వయంగా అధికారులు వెళ్లి ఆఫీషియల్‌గా పిలుస్తారని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## మోదీ శక్తివంతమైన ప్రసంగం




న్యూఢిల్లీ: డిసెంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :భారతదేశం ఇతర దేశాలతో పోలిస్తే మెరుగైన స్థితిలో ఉందని, ప్రపంచంలోని సవాళ్ల మధ్య భారతదేశం వేరే లీగ్‌లో కనిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీఅన్నారు. శనివారంనాడిక్కడ జరిగిన 23వ హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్-2025 లో ప్రధాని శక్తివంతమైన కీలకోపన్యాసం చేశారు. భారతదేశ వృద్ధి రేటు నుంచి మహిళా సాధికారత వరకూ పలు అంశాలను ప్రధాని తన ప్రసంగంలో ప్రస్తావించారు. భారతదేశం సాధిస్తున్న వృద్ధిని ప్రధాని హైలైట్ చేస్తూ, 'నేషన్ ఫస్ట్ పాలసీ'కి అనుగుణంగానే ఇవాళ్టి సంస్కరణలన్నీ ముందుకు సాగుతున్నా యని చెప్పారు. అనిశ్చితి ప్రపంచంలో సంస్కరణల ఆధారిత ఆర్థిక ఎజెండా కారణంగా పురోగతికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా భారత్ నిలుస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మందగమనం నెలకొన్న తరుణంలో భారత్ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు వెళ్తోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని రెండో త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి రేటు నమోదయ్యిందని గుర్తు చేశారు. ఇది ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ చోదక శక్తిని నిరూపిస్తోందన్నారు. ఇది కేవలం నంబర్ మాత్రమే కాదని, మన బలమైన స్థూల ఆర్థిక వ్యవస్థకు సూచిక అని తెలిపారు. గరిష్ఠ వృద్ధి, కనిష్ఠ ద్రవ్యోల్బణానికి ఇండియా మోడల్‌గా నిలుస్తోందని చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో నారీ శక్తి పాత్ర ప్రశంసనీయమని మోదీ అన్నారు. ప్రతి రంగంలోనూ మన ఆడకూతుళు తమదైన ముద్రవేసుకుంటున్నారని, ఆటంకాలు తొలగించుకుంటూ ముందుకు వెళ్తున్నారని, గగనతలంలోనూ తమ శక్తిసామర్థ్యాలను చాటుకుంటున్నారని ప్రశంసించారు.

2 లో

## ఇండిగో సంక్షోభం..

### బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్న కేంద్ర మంత్రి




న్యూఢిల్లీ: డిసెంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :ఇండిగో సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఈ మేరకు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. 'ఇండిగో సంక్షోభంతో ప్రయాణీకులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణీకులందరికీ రేపటిలోగా డబ్బులు రీఫండ్ చేయాలని ఆదేశించాం. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడు తున్నాము. డీజీసీఏ తరఫున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ

2 లో

## రేవంత్ ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి ఫైర్



యాదాద్రి, డిసెంబర్ 06 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు ఎందుకోసం నిర్వహిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజాతీర్పును వంచించి నందుకు ఈ విజయోత్సవాలు జరుపు తున్నారా? అని నిలదీశారు. ఇవాళ (శనివారం) భువనగిరిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కిషన్‌రెడ్డి. కల్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వనందుకా..? మహిళలకు రూ. 2500 ఇవ్వనందుకా..? ప్రజాపాలన విజయోత్సవాలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపణలు చేశారు. భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని విమర్శించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను భూములు అమ్మే ఇస్తున్నారని ఆక్షేపించారు. ఎన్టీపీసీ నుంచి విద్యుత్‌ను కొను గోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆసక్తి చూపించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రీజనల్ రింగ్ రోడ్డు 50 శాతం పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపనుందని ప్రస్తావిం

2 లో

## కేసీఆర్ అధికారంలోకి వస్తే మళ్లీ ముంచేస్తారు...



నల్లగొండ, డిసెంబర్ 06 (నమస్తే హైదరాబాద్) : తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇవాళ(శనివారం) నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి.

**కేసీఆర్ హయాంలో దొడ్డుబియ్యం..**

'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**ముంచే రోజులొస్తాయి..**

'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయినా.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగింది. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ ఆయన కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరు అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## నిధులడిగే ఓపిక ఉంది!



డిసెంబర్ 06 (నమస్తే హైదరాబాద్) :అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. తెలంగాణపై కేంద్ర వివక్ష చూపుతోందని, రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిదుల్ని ఇవ్వడం లేదని ఆరోపించారు. బీఆర్ఎసకు రెండు సార్లు అధికారం ఇస్తే సొంత ఆస్తులు సంపాదించుకున్నరని, ఫామ్‌హౌసలు కట్టుకొని, విమానాలు కొనుక్కున్నరని, టీవీ చానళ్లు, పత్రికలు పెట్టుకున్నరని చెప్పారు. ప్రజల జీవన

2 లో

## సోనియా ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఎలా అమలు చేస్తుంది?



హైదరాబాద్, డిసెంబర్ 06 (నమస్తే హైదరాబాద్) తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో

2 లో

## 30 ఏళ్లలో తొలిసారిగా..



తెలంగాణ నుంచి ఒక మహిళా ఎంపీ మూడు దశాబ్దాల తర్వాత ఒకేసారి రెండు కీలకమైన ప్రైవేట్ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టడం ఒక విశేష పరిణామంగా నిలిచింది. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మహిళల ఆరోగ్యం, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా ఈ చారిత్రక అడుగు వేశారు. ఈ రెండు బిల్లులను లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది.

1. నెలసరి ప్రయోజన బిల్లు 2024 .. 4 రోజులు పెయిడ్ లీవ్స్ డిమాండ్..

డాక్టర్ కడియం కావ్య ప్రవేశపెట్టిన బిల్లులలో నెలసరి ప్రయోజన బిల్లు 2024 అత్యంత కీలకమైనది. ఉద్యోగినులకు నెలసరి సమయంలో 4

# మోదీ శక్తివంతమైన ప్రసంగం

మూడు రోజుల సమ్మిట్‌లో భాగంగా ప్రధాని ముగింపు ఉపన్యాసం చేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటులు హుగ్ గ్రాంట్, అమీర్ ఖాన్ తదితర ప్రముఖులు చివరిరోజు సమ్మిట్‌లో పాల్గొన్నారు.

# ఇండిగో సంక్షోభం.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్న కేంద్ర మంత్రి

చేశాం. దీని కారణమైన బాధ్యులపై చర్యలు తీసు కుంటాను' అని ఆయన అన్నారు. ప్రయాణీకులకు గుడ్‌న్యూస్.. విమాన ప్రయాణీకులకు కేంద్ర పౌర విమానయాన శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇండిగో సంక్షోభం కారణంగా పెరిగిన విమాన టికెట్ ధరలపై కీలక నిర్ణయం తీసుకుంది. విమాన టికెట్ ధరలు గరిష్టంగా 18 వేల రూపాయలు మించవద్దని విమాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. విమానయాన శాఖ టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా విభజించింది.

0 నుంచి 500 కిలోమీటర్ల వరకు టికెట్ ధరలను 7500 రూపాయలుగా నిర్ణయించింది. 500 నుంచి 1,000 కిలోమీటర్ల వరకు 12 వేల రూపాయలు.. 1000 నుంచి 1500 కిలోమీటర్ల వరకు 15 వేల రూపాయలు.. 1,500 కిలోమీటర్లు దాటితే టికెట్ ధర18 వేల రూపాయలు మించవద్దని స్పష్టం చేసింది.అన్ని ఎయిర్‌లైన్స్‌కు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. చార్జీల పరిమితులు బిజినెస్ క్లాస్, ఆర్‌సీఎస్, ఉడాన్ విమానాలకు వర్తించవని కూడా కేంద్ర తెలిపింది. అయితే, ఎయిర్‌లైన్స్ సంస్థలు కేంద్ర పౌర విమానయాన శాఖ ఆదేశాలను పట్టించుకోవటం లేదు. పలు ఎయిర్ లైన్స్ సంస్థలు ఢిల్లీ నుంచి హైదరాబాద్ టికెట్ ధరను 62 వేల రూపాయలు పెట్టాయి.

# నిధులడిగే ఓపిక ఉంది!

ప్రమాణాలు మాత్రం మారలేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లేనని, ఒక్క గింజ కొనేది లేదు దిక్కున్న చోట చెప్పుకొండని అన్నారని రేవంత్ ప్రస్తావించారు. తమ ప్రభుత్వం చివరి గింజ వరకు కొంటోందని చెప్పారు. సన్న వడ్లు పండిస్తే రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నిలబెట్టుకున్నామని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు బంద్ అవుతుందని, రుణమాఫీ అబద్ధమని, కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారం చేశారన్నారు. తెలంగాణను దోచుకున్నోళ్లకే కరెంట్ పోయిందని, గడీలోళ్ల కరెంటు పీకేందుకే కాంగ్రెస్ వచ్చిందని వ్యాఖ్యానించారు. దుక్కిదున్నే రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్ పార్టీదని, 2004లో దేశంలోనే రైతాంగానికి ఉచిత విద్యుత్‌పై రాజశేఖర్‌రెడ్డి తొలి సంతకం చేశారని ప్రస్తావించారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. పక్కనున్న ఆంధ్రప్రదేశ్‌కు రెండింతల ధాన్యం పండిస్తున్నట్లు గుర్తు చేశారు. 1.10 కోట్ల రేషన్ కార్డుల మీద 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని ప్రకటించారు. ఏడాదికి రూ.11 వేల కోట్ల భారం అవుతున్నప్పటికీ పేదలకు సన్నబియ్యం ఇవ్వాల్సిందేనని కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించిందని, ధనిక రాష్ట్రం సీఎంగా కేసీఆర్ ఎన్ని ఇళ్లు కట్టించారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని 65 లక్షల మంది ఆడపడుచులకు చీరలను కానుకగా ఇస్తున్నామని చెప్పారు. ప్రతీ ఆడపడుచుకు చీరె అందేలా కాంగ్రెస్ కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరారు. మార్చి నెలలో పట్టణ ప్రాంతాల్లో ఉండే 35 లక్షల మంది మహిళలకు చీరెలను అందిస్తామన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను రెఫరెండంగా ప్రకటించి, ప్రచారం చేసిన కేటీఆర్‌ను ఓటర్లు బండకేసి కొట్టారని సీఎం అన్నారు. సిగ్గు లేకుండా కనీసం నెల కూడా కాకుండానే మళ్లీ తిరుగుతూ అబద్ధాల ప్రచారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. నాలుగు సార్లు ఎన్నికల్లో ప్రజలు పండబెట్టి వీపు మీద గుద్ది చెప్పినా బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు పంచాయతీ ఎన్నికల మీద దృష్టి పెట్టొద్దని ముఖ్యమంత్రి కోరారు. చదువు ఒక్కటే మీ జీవితాన్ని, తలరాతను మార్చుతుందని చెప్పారు. నాణ్యమైన విద్యను అందించి, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా, ఐపీఎస్, ఐఏఎసలుగా తీర్చిదిద్దే బాధ్యత తనదని అన్నారు. గొల్లోళ్లు గొర్రెలు పెంచుకోవాలే, బెస్తోళ్లు చేపలు పట్టుకోవాలే, ఎస్సీలు చెప్పులు కుట్టుకోవాలె అన్నట్లుగా కేసీఆర్ పథకాలు తెచ్చిండని, ఆయన పిల్లలు రాజ్యం ఏలాలంటే మీ పిల్లలు గొర్లు, చేపలు పెంచుకోవాలన్నది ఆయన ఉద్దేశమని చెప్పారు. ప్రభుత్వం భూములు ఇస్తుందనో, ఆస్తులు పంచుతుందనో ఆశలు పెట్టుకోవద్దని, 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని, వాటికి కష్టపడండని చెప్పారు.

ప్రభుత్వంతో మంచిగా ఉండేటోడిని ఎన్నుకోండి

గ్రామాల అభివృద్ధికి యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. ప్రజల మనుసులు గెలిస్తే ఆటోమెటిక్‌గా పదవులు వస్తాయనడానికి తానే ఉదాహరణ అని చెప్పారు. 2006లో జడ్పీటీసీగా ఇండిపెండెంట్‌గా గెలిచానని, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యానని ప్రస్తావించారు. కొనుక్కుంటే పదవులు రావని, వాటికి ఖర్చు పెట్టవద్దని సూచించారు. గ్రామాల్లో సర్పంచులు మంచోళ్లు ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందని, తీట నోరు పెట్టుకునే మాట్లాడితే ఏం పనీ జరగదని హితవు పలికారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు తావు ఇవ్వొద్దని, తమ ప్రభుత్వంతో కలిసి, మంత్రి దగ్గర కూర్చొని పనులు చేయించుకొనే వాడిని చూసి ఎన్నుకోవాలని సలహా ఇచ్చారు. పంచాయతీ పెట్టుకునే వాడు వస్తే గ్రామానికే నష్టమని హెచ్చరించారు. పథకాలు మంచిగా అందాలంటే మంచోడు సర్పంచికావాలని, ఆఫ్ ఇద్దునా, ఫుల్ ఇద్దునా అనే వాడిని ఎంచుకోవద్దని సూచించారు.

# 30 ఏళ్లలో తొలిసారిగా..

రోజులు వేతనంతో కూడిన సెలవులు తప్పనిసరి చేయాలని ఈ బిల్లు కోరుతోంది. పనిచేసే ప్రదేశాలలో మహిళలకు అవసరమైన సౌకర్యాలు, అందుబాటు గదులు, శుభ్రమైన రెస్ట్‌రూములు, తగిన ఆరోగ్య వసతులు కల్పించాలని చట్టపరమైన నిబంధనలను ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యం, ఉద్యోగ ఉత్పాదకత , భద్రత దృష్ట్యా ఈ చర్య అత్యంత కీలకమని ఆమె స్పష్టం చేశారు. మహిళల హక్కులను ఉల్లంఘించే కంపెనీలకు భారీగా జరిమానాలు విధించాలని బిల్లులో పేర్కొన్నారు.

ఇప్పటికే కర్ణాటక, బిహార్, ఒడిషా వంటి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా సెలవులను అమలు చేస్తుండగా, ఈ బిల్లు ద్వారా దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో కూడా ఈ విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్‌కు బలం చేకూరుతుంది.

2. ఒంటరి మహిళల సామాజిక భద్రతా బిల్లు..

డాక్టర్ కడియం కావ్య ప్రవేశపెట్టిన రెండో బిల్లు ఒంటరి మహిళల సామాజిక భద్రతపై దృష్టి సారించింది. ఒంటరి మహిళలు, వితంతువులు, ఆపన్నస్థితిలో ఉన్న స్త్రీలకు ప్రభుత్వం ద్వారా తక్షణమే అత్యవసర సహాయం అందించాలని ఈ బిల్లు కోరుతోంది. వారికి ఆధార వేతనాలు.. గృహ భద్రత, ఇతర ముఖ్యమైన సామాజిక సంక్షేమ చర్యలు తక్షణమే అందేలా ఒక ప్రత్యేక విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఈ రెండు బిల్లుల ఆమోదం మహిళా సాధికారత దిశగా ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని, దేశవ్యాప్తంగా మహిళా సంక్షేమానికి మార్గదర్శకంగా ఉంటుందని మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# సోనియా ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఎలా అమలు చేస్తుంది?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ కామెంట్స్ చేశారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు.పదేళ్లలో రూ. 3500 కోట్లు సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరపున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ ఈ సాయం చేశారని చెప్పుకొచ్చారు.

నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు.

ఏకాధిపత్యం వల్ల అనర్థం

లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ (ఏకాధిపత్యం) వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.

ఎలా అమలు చేస్తుందికేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. సోనియా ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుంది? అని ప్రశ్నించారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని, లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు.

# రేవంత్ ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి ఫైర్

చారు. కొమురవెల్లి మల్లన్న రైల్వేస్టేషన్‌ను సంక్రాంతి తర్వాత ప్రారంభిస్తామని ప్రకటించారు. బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిని వచ్చే ఏడాదిలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. కాగా, ఆఫ్రికా దేశంలోని మాలిలో కిడ్నాప్‌నకు గురైన తన కుమారుడును సురక్షితంగా తీసుకురావాలని కిషన్‌రెడ్డికి నల్లమాస ప్రవీణ్ గౌడ్ తండ్రి జంగయ్య వినతిపత్రం అందజేశారు. సురక్షితంగా తీసుకువచ్చేందుకు కేంద్రం తరపున అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు కిషన్‌రెడ్డి.

# సేంద్రియ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు : కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** సేంద్రియ గ్రామీణ ఉత్పత్తులకు ప్రాధాన్యతివ్వాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మస్జీద్ బండ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'వరం' ఆర్గానిక్ స్టోర్ ను శనివారం కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వారు మాట్లాడుతూ... సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుందని, గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు ప్రస్తుతం మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవని అన్నారు. నిర్వాహకులు మురళి మరియు వారి కుటుంబ సభ్యులను ఆర్గానిక్ స్టోర్ ను ఏర్పాటు చేసినందుకు అభినందించారు. వినియోగదారులకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం, చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత పాటిస్తూ.. సరసమైన ధరలకు సరకులను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మురళి, సంతోష్ రెడ్డి, పవిత్ర లక్ష్మి, నారాయణ, దీపక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్




**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** డా.బి.ఆర్.అంబేద్కర్ అడుగు జాడల్లో అందరం నడుద్దామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.శనివారం డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గృహకల్ప సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు,కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుదంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్.డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకళ, జయ, హరి, కుమారి, కళ్యాణి, దేవి, నరసింహారావు, రెడ్డి, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడం మనందరి బాధ్యత

## బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా చందానగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ చూపించిన సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలు కొనసాగించేందుకు మనందరం కట్టుబడి ఉండాలని ఆయన ఆశయాలను నెరవేర్చడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, బీజేపీ నాయకులు పవన్, పాలెం శ్రీనివాస్, నవీన్, సురేందర్, శివ ప్రసాద్, సాయి చరణ్ గౌడ్, చందు, శ్రీకాంత్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో సంస్థ ఉప్పల్ రింగ్ రోడ్ ప్రధాన రహదారిపై చిత్ర విచిత్రమైన అడ్డగోలు దందాలు

**ఉప్పల్, డిసెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):**హైదరాబాద్ మెట్రో సంస్థ ఉప్పల్ రింగ్ రోడ్డు ప్రధాన రహదారిపై అడ్డగోలుగా కట్టడాలు నిర్మించడం పట్ల భగాయత్ రైతులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు.1979 లో అప్పటి ప్రభుత్వం ఇన్నర్ రింగ్ ప్రతిపాదించి 200 ఫీట్లు రోడ్డు కొరకు రైతుల వద్ద నుంచి భూమి సేకరించి రెండు వైపులా రెండు లైన్ల రోడ్డు వేసి, తరువాత నాలుగు లైన్ల రోడ్డు వేసి అనంతరం భవిష్యత్తు ట్రాఫిక్ ను ఉద్దేశించి, ఇతర అవసరాల దృష్ట్యా ప్రభుత్వం విడిచిన భూములను హైదరాబాద్ మెట్రో సంస్థ మెట్రో నిర్మాణ పనుల కోసం వాడుకొని ఇప్పుడు ఏకంగా లీజుల పేరుతో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి కమర్షియల్ దందాలకు దిగడం గమనార్హమని వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రో సంస్థ కమర్షియల్ దందాలను ఏమాత్రం పట్టించుకోని జిహెచ్ఎంసి అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ భగవత్ రైతులు గ్రామ పెద్దలు మేకల మధుసూదన్ రెడ్డి , దుబ్బ నరసింహారెడ్డి, మేకల శివారెడ్డి,సల్ల వీరారెడ్డి, మేకల వెంకట్రామిరెడ్డి , చర్ల రామిరెడ్డి , రామకృష్ణారెడ్డి లు మీడియాతో మాట్లాడుతూ

మరోవైపు ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ నుండి - నాగోల్ ఫ్లైఓవర్ పేరుతో ఉప్పల్ రింగ్ రోడ్ ప్రధాన రహదారుల కిరువైపులా ఉన్న పట్టాదారులకు,గృహ నిర్మాణదారులకు సంవత్సరానికి నాలుగు ఐదు సార్లు నోటీసులు పంపిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారు. మరోవైపు హైదరాబాద్ మెట్రో సంస్థ వారు మాత్రం అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మిస్తున్నట్లు ప్రధాన రహదారి పక్కన పెద్ద పెద్ద షెడ్లు నిర్మిస్తున్నారని స్థానికులు



ఆశ్చర్యపోతున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కట్టడాలను నిరోధించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మంజీరా డైమండ్ హైట్స్‌లో ప్రజా సమస్యలపై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మంజీరా డైమండ్ హైట్స్ కాలనీలోని ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శనివారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీ వీధుల్లో పర్యటించిన కార్పొరేటర్ ని నివాసితులు భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయిన విషయాన్ని తెలియజేస్తూ, పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కాలనీ ప్రజలు కోరారు.దీంతో స్పందించిన గంగాధర్ రెడ్డి సంబంధిత అధికారులకు సమస్యలను నోట్ చేసి, అవసరమైన నిధులు కేటాయించి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు.కాలనీ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న కార్పొరేటర్ ను కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లో ప్రతి కాలనీ, బస్తీలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే తమ లక్ష్యమని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రషీద్,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ కాలనీ వాసులు పి.ఆర్. రావు, రాకేష్, అర్జున్, ఫణి సుందరాచారి, సీనియర్ నాయకులు శేఖర్, శ్రీశైలం, , మహిళలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరిక

## గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం లకవత్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ ప్రవీణ్ ,బోడ మోర్ సింగ్.,బోడ ప్రేమ్ సింగ్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, ఇంచార్జ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. జిల్లా సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుందర్ రాం రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు అయిపోతున్న పేద ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్)** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా. శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్, సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి, గ్రామ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, గోలి కృష్ణారెడ్డి, జక్కుల గంగరాజు, నడిదే చల్మారెడ్డి, బుర్ర ప్రభాకర్ రెడ్డిరాజుల యాకన్న, రేగడి సోమన్న, నీలారపు మహేష్, నాతి పూర్ణచందర్, సురేష్, చింత ఉపేందర్, చింత సురేష్, మచ్చ సందీప్, చింత లక్ష్మణ్, మచ్చ చింటూ తదితరులు పాల్గొన్నారు

# సాయి ఈశ్వరా చారి మృతదేహాన్నికి నివాళులు అర్పించిన జనసేన నాయకులు ప్రేమకుమార్

## కుటుంబ సభ్యులకు 25,000 రూ..ఆర్థిక సహాయం





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** జగద్గిరిగుట్టలో 42% బీసీ రిజర్వేషన్ల కోసం సాగుతున్న ఉద్యమంలో భాగంగా తన ప్రాణాలని అర్పించిన అమరవీరుడు సాయి ఈశ్వరా చారి పార్థిక దేహానికి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్, కుత్బుల్లాపూర్ ఇంచార్జి నందగిరి సతీష్ నివాళులు అర్పించారు.సాయి ఈశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి అమరవీరుని కుటుంబానికి మనోధర్యం కల్పించి అర్థిక సహాయం గా ప్రేమ కుమార్ వారికి 25,000 రూపాయలు సహాయం చెయ్యటం జరిగింది. బీసీ హక్కుల కోసం పోరాడుతూ అమరుడైన సాయి ఈశ్వరా చారి త్యాగం వృథా కాకుండా ఉండేలా పార్టీ తరపున న్యాయపోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయం కోసం, బీసీ వర్గాల హక్కుల సాధన కోసం ఒక యువ ఉద్యమకారుడు ప్రాణత్యాగం చేయడం ఎంతో బాధాకరమని, అలాంటి త్యాగాలు ప్రభుత్వాన్ని కదిలించేలా ప్రజా ఉద్యమాలు మరింత బలపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దుర్గా ప్రసాద్ , వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్ , పోలేబోయిన శ్రీనివాస్, వీర గడ్డం, కార్యకర్తలు, హాజరై సాయి ఈశ్వరా చారికి నివాళులు అర్పించారు.

# శ్రీ సాయి మోడల్ స్కూల్ లో ఉచిత దంత వైద్యశిబిరం






**ఉప్పల్, డిసెంబర్ 6 (నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శ్రీ సిరి మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్, ఎస్ వి ఆర్ మెడికల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పల్ స్వరూప్ నగర్ కాలనీలోని శ్రీ సాయి మోడల్ స్కూల్ లో శనివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సౌజన్య పాల్గొని విద్యార్థులకు దంత సమస్యలు ఉన్న వారికి తగిన పరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు దంత సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. దంత సమస్యలు తీవ్రమవ్వక ముందే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. క్రమం తప్పకుండా బ్రష్ చేయడం, పళ్లపై ప్లాక్ ఏర్పడకుండా ఉండేలా పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రజిత మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని చెప్పారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులు దంత పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యుల సూచనలు పొందారని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంత చేసినందుకు స్కూల్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు నాయకత్వంలో

# నేడు ఇందిరాపార్కు వద్ద చేపడుతున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం:జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్, డిసెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన సందర్భంగా రేపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు %చీ%. రాంచందర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా చౌక్ వద్ద నిర్వహించబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. నాచారంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపాల్ గౌడ్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. అబద్దాలను అచ్చు గుద్దినట్టు చూపించే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు అని చెప్పి ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించాడని ఆరోపించారు. ప్రజలు రేవంత్ రెడ్డిని గుడ్డిగా నమ్మి ఓట్లేసారని ఇప్పుడు నెత్తి కొట్టుకుంటున్నారన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందా లేదా అని ఉన్నప్పుడే తెలంగాణను దోచుకోవాలన్నట్టు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ఆరు గ్యారెంటీలలో పూర్తిస్థాయిలో ఏ ఒక్క గ్యారంటీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు కుమ్మగల్లు నవీన్ కుమార్, సీనియర్ నాయకులు మల్కా ప్రకాష్,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతికి ఘన నివాళులు

## కాజీపేట బాపూజీనగర్‌లో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం



**కాజీపేట, డిసెంబర్ 06 : నమస్తే హైదరాబాద్** భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా కాజీపేట బాపూజీనగర్ పోచమ్మ గుడి ఆవరణలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మరియాల కృష్ణ పాల్గొని మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, అందరికీ సమానత్వం సాధన కోసమే డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశ పురోగతికి దిశానిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయకుమార్, కోశాధికారి పప్పులో గోవర్ధన్, జీడబ్ల్యూఎంసీ 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగారావు, సిహెచ్ కొమ్మలు, కొండ్ర నర్సింగారావు, తండ మల్ల వేణు, కొత్త రవి, కందరి రాజమౌళి, ఉగ్గుల భద్రయ్య, బండి రామచందర్, పడిదెల శేఖర్, పోతుల సాంబయ్య, జానపట్ల యాదగిరి, పోతరాజు రాజేశ్వరరావు, కేవీ రావు, బొబ్బిలి రాజేందర్, గొర్రె ఈశ్వర్, గడ్డం వెంకటస్వామి, సింగారపు రాజు, బండారి నర్సింగారావు, మద్దెల కార్తీక్, బరాబరి శ్రీకాంత్, పరిష బాబురావు, మర్యాల ప్రవీణ్, బోహిని వెంకట్రావు, పర్లపెల్లి రాజేష్, రామ్ వెంకట్రావు, అల్వాల అనిల్ కుమార్, బరాబరి కుమార్ స్వామి, చలమల్ల రాజ్ కుమార్, కొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొని డా.అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# చైతన్య భారతి పాఠశాలలో ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్











**ఉప్పల్, డిసెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ గణేష్ నగర్ లోని చైతన్య భారతి పాఠశాల లో ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది.విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నోరూరించే రుచులతో వంటలు చేశారు. తల్లిదండ్రుల సహకారంతో చేసిన ఈ వంటకాలను స్కూల్లో ప్రదర్శించగా.. టీచర్లు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, కాలనీ పెద్దలు వారిని అభినందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆహారపు అలవాట్లు, ఆరోగ్య సూత్రాలను తెలియజేసేందుకు ఈ ఫెస్ట్ దోహదపడుతుందని స్కూల్ ప్రిన్సిపాల్ వేములకొండ వెంకన్న గౌడ్, వైస్ ప్రిన్సిపల్ వేములకొండ శోభ గౌడ్ లు తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాల పట్ల పిల్లలకు అవగాహనా ఈ కార్యక్రమం తోడ్పడిరదని అన్నారు. ఈ ఫెస్టివల్లో భారతదేశంలోని వివిధ రకాల వంటకాలని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తయారుచేసుకొని రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ పాఠశాలల ప్రతినిధులు పి.వి. రామనర్సయ్య వేములకొండ సోమశేఖర్, వెంకటేశ్వరరావు, వి.ఎం.ఎస్. సోమశేఖర్, సంజీవరెడ్డి, ఉపేందర్, కిరణ్, సోమశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులను వారు అభినందించారు.

# ట్రంక్‌లైన్ పూడికతీతకు రూ.1.98 కోట్ల నిధులు మంజూరు,:సీఎం రేవంత్‌రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన పరమేశ్వర్‌రెడ్డి

– రామంతాపూర్, హబ్సిగూడ కాలనీవాసులకు మంజూరు పత్రాలను అందజేసిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లకు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ట్రంక్‌లైన్‌లో పూడిక తీత పనులకు ఏకంగా రూ.1.98 కోట్ల నిధులను హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ మంజూరు చేసింది. సూపర్ సక్కర్ మిషన్ తో ఈ పనులను చేపట్టనున్నారు. నిధుల మంజూరుకు సహకరించి, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కేటీఆర్ నగర్ కమాన్ నుండి రామంతాపూర్‌లోని మెడ్‌ప్లస్ శ్రీ రామ కాలనీ వరకు 900 మి.మీ వ్యాసం సీవర్ లైన్, రామంతాపూర్‌లోని మెడ్‌ప్లస్ శ్రీ రామ కాలనీ నుండి వాసవి నగర్ స్ట్రీట్ నెం.4 వరకు 600 మి.మీ, వాసవి నగర్ స్ట్రీట్ నెం.4 నుండి రామ్ రెడ్డి నగర్ స్ట్రీట్ నెం.9 వరకు 450 మి.మీ సీవర్ మెయిన్‌ల డీసిల్టింగ్ పనులను చేపట్టనున్నారు. ఈ పనులను ఆధునిక టెక్నాలజీతో 4000 సెం.మీ/గం వెక్యూమ్ కలిగిన సూపర్ సకర్ మెషిన్ ఉపయోగించి కార్టింగ్ లీక్ ప్రూఫ్ కంటైనర్లతో పూడిక తీత పనులను చేయనున్నారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శనివారం రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లలోని కాలనీవాసులకు నిధుల మంజూరు పత్రాలను అంద చేశారు. త్వరలోనే పనులను చేపట్టనున్నట్టుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో రామంతాపూర్,హబ్సిగూడ డివిజన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# హబ్సిగూడా చౌరస్తాలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో డాక్టర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి





**ఉప్పల్, డిసెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ లో భారత రాజ్యాంగ రూపకర్త, డా"బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కంది ఆగి రెడ్డి , బి.సుధాకర్ రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ,హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయకుమార్ , డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా), సీనియర్ నాయకులు నర్సింగ్ రావు , రాష్ట్ర ఎస్ సి. సెల్ కార్యదర్శి సోలమన్ బాబు , హబ్సిగూడా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్ , డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న , డివిజన్ నాయకులు ధర్మరాజు, సాయి కిరణ్, రాము, సాయి బాబు, రవి సాయి కుమార్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కంది నాగిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశానికి ఆత్మ వంటి రాజ్యాంగాన్ని ప్రసాదించిన మహనీయులుగా అంబేద్కర్ ను అభివర్ణించారు. సామాజిక న్యాయం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన నాయకుడిగా కొనియాడారు. అంతేకాకుండా హక్కుల కంటే బాధ్యతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడమే బాబా సాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళిగా వారు పేర్కొన్నారు.

## ఘట్కేసర్ చార్టెడ్ ప్రెసిడెంట్ సార శ్రీనివాస్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన లయన్ క్లబ్ సభ్యులు




**ఘట్కేసర్ డిసెంబర్ 6 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాసవి టవర్స్ లో ఘట్కేసర్ లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ సారా శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ సభ్యులు అందరూ కలిసి కేక్ కట్ చేయించి సాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బచ్చు ప్రమోద్, నాగేష్, కృష్ణ ప్రసాద్, రేసు లక్ష్మారెడ్డి, రాజు, అడ్వకేట్ సత్యనారాయణ, హిమబిందు, లక్ష్మి, రవి శంకర్, నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి అని, పేద, బడుగు బలహీనులకు రాజ్యాంగ పరంగా అనేకచట్టాలు తెచ్చి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం జరిగే సమరశీల పోరాటాలపై చెరగని ముద్రవేసిన మహనీయుని బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో జి.రవి, %జన%. భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, అగ్రవాసు, భారత్ గౌడ్, మహేష్, రవీందర్, సుధాకర్, ఇంతియాజ్, నారాయణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బండి రమేష్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** స్వయంకృషితో దేశ అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి కాలనీ, ఫోర్త్ ఫేస్ లో బాబ్జి ఆధ్వర్యంలో, మరియు బోయిన్ పల్లి లో దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఉన్న ఆయన విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమీ లేని స్థాయి నుంచి దేశఅత్యున్నత స్థాయికి ఎదగడం అంటే సామాన్య విషయం కాదని అలాంటి వ్యక్తి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రాసి భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్, అప్పారావు, శివ చౌదరి, నలినీకాంత్, శ్రీరాములు, రాజు ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ రాజేందర్, అస్లాం సోఫీ, షహేన్షా, గౌస్ ,అక్రమ్ ,అస్లాం పాషా, రజిత ,సంధ్య ,కల్పన, సభ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకి కృషిచేద్దాం

*– ఉప్పల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్*







**ఉప్పల్ డిసెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న, మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖా మంత్రి, సామాజిక న్యాయ పోరాట ముఖచిత్రం అనదగిన డా.బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్, రాజనీతి శాస్త్ర విభాగం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో సభాధ్యక్షులు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మరియు సిబ్బంది, విద్యార్థులు కలిసి డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో పుష్పాంజలి ఘటించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అంబేద్కర్ అందించిన వరాలని, మనమంతా అంబేద్కర్ ఆశయ సాధనకి కృషిచేద్దామని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ పేర్కొన్నారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్ మాట్లాడుతూ కులం పునాదులపై దేశం, జాతి నిర్మాణం చేయలేమని పేర్కొంటూ.. కళాశాల గ్రంథాలయం కోసం అంబేద్కర్ రాసిన కులనిర్మూలన పుస్తకాలను బహుకరించారు. మహిళా సాధికారతా విభాగం సమన్వయకర్త డా.ఎన్ రాజశ్రీ మాట్లాడుతూ మహిళల పురోభివృద్ధితో సమాజ అభివృద్ధిని కొలమానం చేసిన అంబేద్కర్ పూజనీయుడన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ దేశాభివృద్ధి అంటే పౌరుల నైతికాభివృద్ధి మాత్రమేనన్న అంబేద్కర్ వ్యాఖ్యలను గుర్తుచేసారు. డా.జి.తిరుపతయ్య, డా.ఆర్ చంద్రసాగర్, డా.వి.శ్రీనివాసరావు తదితర వక్తలు ప్రసంగించారు. సరైన కార్మిక చట్టాలను, మహిళా హక్కులను సాధించిన మహనీయుడిగా కీర్తించారు. ఎన్ఎస్ఎస్ పిఓ విశ్వనాథ్ కుమార్, డా.పి.వెంకటేశ్వర్లు, నందకిషోర్ తదితరులు పాటలు పాడారు. అంబేద్కర్ రాసిన పుస్తకాలపై పుస్తక సమీక్ష పోటీని ప్రకటించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

## అంబేద్కర్ ఆశయాలను బి.ఎస్.పి నెరవేస్తుంది-అంబాల ప్రశాంత్



**హనుమకొండ డిసెంబర్ 6 నమస్తే హైదరాబాద్** హనుమకొండ డా,,బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ వర్దంతి సందర్భంగా బీఎస్పీ ఆధ్వర్యంలో,వర్ధంతి ఘనంగా జరిపించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రశాంత్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ శిల్పిగా సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అపారమని సమాజంలో విద్య మరియు హక్కుల గురించి ప్రజలకు అంబేద్కర్ అందించిన ప్రేరణ నేటికీ మార్గదర్శకమని బాబా సాహెబ్ లక్ష్యం అసంపూర్ణంగా ఉంది కాని బీఎస్పీ దానిని పూర్తి చేస్తుంది బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం సాధించాలని అని హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రశాంత్ అన్నారు.ఈ కార్యక్రమములో, హనుమకొండ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రశాంత్,జోనల్ ఇంచార్జి వైనాల కార్తిక్, బొట్ల భరత్,సీత రాజుకుమార్, గైని రవీందర్,నద్దునూరి దీపక్, ముకినిపల్లి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం బీసీ జేఏసీ ఆధ్వర్యంలోని ఉప్పల్ చౌరస్తాలో అమరుడు సాయి ఈశ్వర చారి కి నివాళులు







**ఉప్పల్, డిసెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** బీసీ రిజర్వేషన్లు అమలుపరచాలని ఆత్మ బలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారి చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఉప్పల్ రింగ్ రోడ్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం బిసి జేఏసీ నేత నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం పరితపించి ప్రభుత్వ మోసాలను గ్రహించి ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారి మరణం వృధా కాదని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ సాధించే వరకు ఆస్ఫూర్తిని తీసుకువెళ్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో రాజకీయ పార్టీలు రేవంత్ రెడ్డి పరిపాలనలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి స్థానిక పంచాయతీ ఎలక్షన్లో కేవలం 17 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీలను అవమానపరచారన్నారు. మా రిజర్వేషన్లు మాకు వస్తే ఉద్యోగ పరంగా, రాజకీయంగా, విద్యలో అమలుపరిస్తే చదువుకున్నవారు ఐపీఎస్ లు, జడ్జిలు, రాజకీయంగా ఎమ్మెల్యేలు సర్పంచులు ఎంపీలు, ఎంబీబీఎస్ ఇంజనీరింగ్ సీట్లు విద్యార్థులకు దక్కుతాయని పేర్కొన్నారు.మోసపూరిత వాగ్దానం ద్వారా సాయి ఈశ్వర చారి మనోవేదనతో పెట్రోల్ పోసుకొని తలగబెట్టుకోవడం ఆత్మ బలిదానం చేయడం ఈ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే కారణమన్నారు దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిసి రాజకీయ పార్టీలకు అతీతంగా కుల సంఘాలకు అతీతంగా బీసీ బాలచందర్, పుప్పాల వెంకటేష్,రవీందర్ ముదిరాజ్,అంబటి జగదీష్,పిట్టల నరేష్, సంపత్,సత్యరాజ్,జల్లి మోహన్,కొంపల్లి రాజు,గోనే శ్రీకాంత్,గడ్డం సాయి, బాల్ చందర్, తెలంగాణ సంపత్, పిట్టల నరేష్ ముదిరాజ్, కొంపల్లి రవీందర్, సంగీ స్వామి యాదవ్, కొంపల్లి రాజ్ కుమార్, బోడ విద్యాసాగర్,నాగార్జున, అశోక్ చారి, కొయ్యడ ప్రసాద్ గౌడ్,సీతారాములు చారి, మట్ట రమేష్ గౌడ్,కావలి నర్సింహా, గుర్రాల మల్లేష్, కృష్ణ ముదిరాజ్,ధనుంజయ చారి, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని శాలువాతో సత్కరిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అయన ప్రజాసేవ, పట్టుదల, నగరాభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్న లక్ష్యంతో భవిష్యత్ కార్యాచరణపై సుస్థిర నిర్ణయాలు తీసుకోనున్నట్లు విశ్వాసం వ్యక్తం చేశారు.– ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా, యూత్ అధ్యక్షులు ప్రభు,రాజశేఖర్, సతీష్,మల్లం వెంకటేష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి,జోసెఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాడి'పై పోతున్న బాలుడి భవిష్యత్తును దారిలో పెట్టిన ఎస్ఐ లక్ష్మణరావు..

**చదువు యెక్క ప్రాముఖ్యతను బాలుడికి వివరించిన ఎస్ఐ..**

**విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అని గ్రహించి..తిరిగి పాఠశాలకు చేరిన బాలుడు..**

**ఎస్ఐ బి.లక్ష్మనరావు సమాజం లో చూపుతున్న సేవగుణం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు..**



**నమస్తే హైదరాబాద్):** తన పని తాను చేసుకుంటూ పక్క వాళ్ళకి ఏమైనా అయితే మనకెందుకులే అనుకుంటున్నా ఈ రోజుల్లో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఆర్ ఎస్ఐ బి. లక్ష్మణరావు తన విధులను గౌరవంతో,అంకిత భావం మరియు చిత్తశుద్ధి తో నిర్వర్తిస్తూనే సమాజం పట్ల బాధ్యతను ప్రదర్శిస్తున్నారు. రోజువారీ విధులల్లో భాగంగా ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో ద్విచక్ర వాహనంపై నలుగురు యువకులు ప్రయాణిస్తున్నట్లు గుర్తించారు. రోడ్డు భద్రత నిబంధనలను ఉల్లంఘించినందుకు ప్రయాణించిన వాహనంపై జరిమానా విధించారు.అనంతరం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో

కౌన్సిలింగ్ ఇవ్వగా ఆ యువకుడు 9వ తరగతి చదువుతు మధ్యలోనే ఆపేసిన విషయాన్నీ తెలుసుకున్నారు.చదువుకోవాలని ఎన్నో మొక్కులు చేసుకున్నట్లు బాలుడి తల్లి ఆవేదనతో చెప్పింది.ఇది విన్న ఎస్ఐ లక్ష్మణరావు బాలుడికి విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు గొప్పతనాన్ని వివరించగా ఆ బాలుడు చక్కగా అర్థం చేసుకొని విద్య తన భవిష్యత్తు ని మార్చగాలదని గ్రహించి మళ్లీ విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రుల సమక్షంలో అంగీకరించాడు. వెనువెంటనే ఇబ్రహీంపట్నం లోని బ్రిలియంట్ స్కూల్‌లో తిరిగి చేరెందుకు దెగ్గర ఉండి మరి అన్ని ఏర్పాట్లు చేసిన ఎస్ ఐ బి.లక్ష్మణరావు తన సిబ్బంది తో పాటు కలిసి వెళ్లి పాఠశాల యాజమాన్యం తో చర్చించి బాలుడిని పాఠశాలకు తిరిగి పంపించారు. విద్యార్థి చక్కగా చదువుకుని భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆర్ఎస్ఐ లక్ష్మణరావు ఆకాంక్షించారు.

తన కొడుకు భవిష్యత్తు ఏమైపోతుందో అన్నా బాధ మరియు భయం నుండి విజయూత్తముడు అవుతాడన్నా నమ్మకం కుదిరిందని ఆనందభాష్పాలతో చెప్పింది ఆ బాలుడి తల్లి. జరిగిన విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు ఎస్ఐ గా విధులు నిర్వహిస్తు తన పని తను చేసుకుంటూనే సమాజం పట్ల చూపుతున్న సేవగుణం చూసి ఎస్ఐ బి.లక్ష్మణరావు నిజమైనా ప్రజా సేవకుడు అంటూ బాలుడి కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బాధిత ప్రయాణికులకు రిఫండ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం: పెమ్మసాని

ఇండిగో విమానాల రద్దుపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. విమానాల రద్దు కారణాలపై దర్యాప్తు చేస్తామన్నారు. పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు. బాధిత ప్రయాణికులకు రిఫండ్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



# రాష్ట్రపతి విందులో పుతిన్ ఏమేం తిన్నారు.. ఏ ఏ ఐటెమ్స్



**నమస్తే హైదరాబాద్ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. 4 ఏళ్ల తర్వాత భారత పర్యటనకు వచ్చి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే ఈనెల 4వ తేదీన ఢిల్లీలో దిగిన పుతిన్.. రెండు రోజులు ఉండి.. డిసెంబర్ 5వ తేదీన రాత్రి తిరిగి రష్యా వెళ్లిపోయారు. అయితే భారత పర్యటన ముగించుకుని తిరిగి వెళ్లే ముందు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం రాత్రి రాష్ట్రపతి భవన్‌లో పుతిన్‌కు ఇచ్చిన ప్రత్యేక విందు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందులోనే అనేక రకాల వంటలను పుతిన్ రుచి చూశారు. భారత్, రష్యా దేశాధినేతలతోపాటు.. మంత్రులు, దౌత్యవేత్తలు, ఇతర ప్రముఖులు ఈ విందులో పాల్గొన్నారు. అయితే ఈ రాష్ట్రపతి విందులో పూర్తిగా శాఖాహార వంటకాలను వడ్డించడం విశేషం.

పుతిన్ కోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన శాఖాహార విందులో భారతీయ, నేపాలీ రుచులు కలిసి ఉన్నాయి. ఆరోగ్యకరమైన మునగాకు సూప్, కాశ్మీరీ వాల్‌నట్ చట్నీతో కూడిన గుచ్చి దూన్ చెటిన్ (మష్రూమ్), జోల్ మోమో (నేపాలీ వంటకం), జాఫ్రానీ పన్నీర్ రోల్ వంటి రకరకాల వంటకాలు మెనూలో ఉన్నాయి. ఇక ఈ విందులో కేసర్-పిస్తా కుల్ఫీ, బాదం హల్వా వంటి వింటర్ డెజర్ట్‌లు కూడా ఉన్నాయి. మునగాకు సూప్‌మునగాకు, పెసర పప్పుతో తయారు చేసిన ఈ హెల్తీ సూప్‌ను కరివేపాకుతో గార్నిష్ చేసి ఇచ్చారు. ఇది త్వరగా జీర్ణం అయ్యేందుకు ఉపయోగపడుతుంది.గుచ్చి దూన్ చెటిన్‌కాశ్మీరీ వాల్‌నట్ చట్నీతో నింపిన మోరెల్ మష్రూమ్స్‌తో తయారు అపెటైజర్ గుచ్చి దూన్ చెటిన్‌ను కూడా మెనూలో చేర్చారు.కాలే చనే కే షికంపురినల్ల శనగల నుంచి తయారు చేసిన ఈ కబాబ్‌లను పుదీన చట్నీ, షీర్‌మల్ బ్రెడ్ (మొఘల్ రోటీ)తో కలిపి వడ్డించారు. వెజిటబుల్ జోల్ మోమోనేపాలీ రుచిగల జోల్ మోమోలను వాటర్ చెస్ట్‌నట్, కారంగా ఉండే టమాటా సాస్‌తో వడ్డించారు.ప్రధాన వంటకాలు (మెయిన్ కోర్స్)రిచ్ గ్రేవీలు, సీజనల్ కూరగాయలతో కూడిన వంటకాలు మెయిన్ కోర్స్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.జాఫ్రానీ పన్నీర్ రోల్‌పన్నీర్, డ్రై ఫ్రూట్స్‌తో తయారు చేసిన జాఫ్రానీ పన్నీర్ రోల్‌కు కుంకుమపువ్వు ఫ్లేవర్‌తో అందించారు. పాలక్ మేథీ మట్టర్ కా సాగ్‌పాలకూర, మెంతి ఆకులను పచ్చి బఠాణీలతో బాగా వండి.. ఆవాలతో తాళింపు వేసిన ఒక రకమైన గ్రేవీ పాలక్ మేథీ మట్టర్ కా సాగ్‌ను కూడా వడ్డించారు. తందూరీ భర్వాన్ ఆలూ

మసాలాలు, పెరుగుతో నానబెట్టిన బంగాళాదుంపలను తందూర్‌లో గ్రిల్ చేసి వడ్డించారు.ఆచారీ బైంగన్‌ఆవకాయ మసాలాలతో వంకాయలను స్వీట్, హాట్‌గా వండారు.యెల్లో దాల్ తడ్కాప్రతి భారతీయుల ఇంట్లో నిత్యం చేసుకునే.. పప్పును అందించారు. అందులో ఇంగువ కూడా వేశారు. జీలకర్రతో తాలింపు వేసి వడ్డించారు.డ్రై ఫ్రూట్ సాఫ్రన్ పులావ్‌బాస్మతి బియ్యంతో వండిన పులావ్‌ను కుంకుమపువ్వు ఫ్లేవర్‌తో రుచికరంగా వండారు.భారతీయ బ్రెడ్స్‌బిస్కటీ రోటీ, లచ్చా పరాఠా, సతానాజ్ రోటీ, మిస్సీ రోటీ, మగాజ్ నాన్ వంటి రకరకాల భారతీయ రోటీలను ఉంచారు. స్వీట్స్, డెజర్ట్స్‌విందు చివరలో వడ్డించిన స్వీట్స్, స్నాక్స్ అందర్నీ ఆకట్టుకున్నాయి.బాదం హల్వావేయించిన బాదాం, ఇతర నట్స్‌తో గార్నిష్ చేసిన బాదాం హల్వాను పుతిన్‌కు వడ్డించారు.కేసర్-పిస్తా కుల్ఫీకుంకుమపువ్వు, పిస్తా, యాలకులతో చేసిన రిచ్ ఇండియన్ ఐస్ క్రీమ్ (కుల్ఫీ) డెజర్ట్‌లలో ఆకర్షణగా నిలిచింది. ఇవే కాకుండా ఫ్రెష్ ఫ్రూట్స్, గుడ్ సందేశ్ (బెంగాలీ స్వీట్), మురుకులు ఏర్పాటు చేశారు. సలాడ్స్‌లో ఖామన్ కక్డీ, మామిడి చట్నీ, గోంగూర చట్నీ వంటివి ఉన్నాయి. గెస్ట్‌లకు ఆరెంజ్, దానిమ్మ, అల్లం, క్యారెట్ కలిపిన యాంటీ ఆక్సిడెంట్స్ రిచ్ జ్యూస్‌ను కూడా అందించారు.

# నిరుద్యోగుల పరిస్థితి ఏంటి.. చూస్తూ ఊరుకోం: ఏపీ హైకోర్టు




**నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్‌వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్‌వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. కిశోర్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. నెలవారీ గౌరవవేతనం ప్రాతిపదికన.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు సింగిల్ జడ్జి వీరి అభ్యర్థనను తిరస్కరించడంతో ధర్మాసనం దగ్గర అప్పీల్ చేయగా విచారణ జరిపింది.. స్టే విధించింది. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీని తప్పుబడుతూ.. భర్తీ ప్రక్రియపై స్టే ఇవ్వొద్దన్న ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. విశ్వవిద్యాలయం అక్టోబర్ 31న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వివిధ విభాగాలలో అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తోంది.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కి ఘన నివాళులర్పించిన చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**ఉప్పల్, డిసెంబర్ 6 ( హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ లో అంబేద్కర్ వర్ధంతి ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చిల్కానగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ అంటరానితనం వివక్షల పై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశ లను చూపిన స్ఫూర్తి ప్రదాత ఆర్థికవేత్త న్యాయ కోవిదుడు రాజ నీతిజ్ఞుడు రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.కార్యక్రమంలో చిల్కానగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కొండ్ర రాములు కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, మాస శేఖర్, బలరాం,చేర్యాల శ్రీనివాస్, యాదగిరి, సుందర్, రవీందర్ గౌడ్ మహమూద్, శ్రీశైలం, శ్రీనివాస్ యాదవ్, ఎం.డి. హనీఫ్ ,ఎండీ. షఫీ



, ముద్ర శ్రీనివాస్ యాదవ్, షెడ్యూల్ కులాల సేవా సంఘం సభ్యులు అంజన్ కుమార్,పార్నంది నర్సింగ్ రావు, డాక్టర్ అశోక్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి: రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్, డిసెంబర్ 6 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శనివారం కామాక్షి పురం రోడ్ నెంబర్ -7, ఎండోమెంట్ కాలనీ, ఆర్టీసీ కాలనీ లలో సిసి రోడ్డు పనులను రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. రోడ్డు పనులు సరిత గతిన పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో దాదాపు 90% అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మిగిలిన పనులను త్వరలో పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు తీసుకురావడానికి సంబంధిత అధికారులను కలిసినట్లు ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి. ఈ. నాగమణి, ఏ.ఈ. మౌనిక, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, బండారు వెంకట్రావు, పసుల ప్రభాకర్ రెడ్డి, చింతోజు శ్రీనివాసాచారి, ప్రహల్లాద్, కందకట్ల దయానంద రెడ్డి, సంకూరి కుమారస్వామి, కల్మకల్లా లింగం, తమ్మలి రవి, దుర్గేష్, నాసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం నుంచి సమాన అవకాశాల దాకా.. మోదీ పాలనలో అంబేద్కర్ మార్గం



**నమస్తే హైదరాబాద్):** రాజ్యాంగ శిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహాపరినిర్వాణ దినం సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయన నివాళులు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన చాటిన సామాజిక న్యాయం, సమానత్వం, గౌరవం వంటి లక్షణాలు నేటి భారత పాలనలో మరింత స్పష్టంగా ప్రతిఫలిస్తున్నాయనే విశ్లేషణ వెలువడుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ నినాదం 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయత్న్' కూడా అదే ప్రజాస్వామ్య స్ఫూర్తికి కొనసాగింపుగా నిలుస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత దశాబ్దంలో సుమారు 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్లు మోదీ వెల్లడించిన విషయాన్ని.. 'భారత రాజ్యాంగం అందరికీ మార్గదర్శి కావాలి' అన్న అంబేద్కర్ ఆశయంతో పోల్చి చూస్తున్నారు.గుజరాత్ సీఎంగా అంబేద్కర్ మార్గంలో మోదీగుజరాత్ సీఎంగా ఉన్న సమయంలోనూ మోదీ అంబేద్కర్ స్ఫూర్తిని కార్యరూపంలో పెట్టే పాలనను అమలు చేశారు. సామాజిక న్యాయ శాఖ ద్వారా నూటికి పైగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి, విద్య, గృహాలు, పారిశుద్యం, ఆర్థిక సాధికారత వంటి రంగాల్లో ఎంతో పురోగతి సాధించారు.అంబేద్కర్ భావనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో అంబేద్కర్ భవన్‌కు శంకుస్థాపన చేశారు. ఆయన విగ్రహాలను ఆవిష్కరించారు. రాజ్యాంగంపై అవగాహన పెంపొందించేందుకు 'సంవిధాన్ యాత్ర'ను ప్రారంభించారు.2007లో అంబేద్కర్ జయంతినాడు 'స్వచ్ఛ గుజరాత్ మహా అభియాన్'ను ప్రారంభించడం ద్వారా పరిశుభ్రతను ప్రజా బాధ్యతగా చూపించి.. అంబేద్కర్ విలువలకు ప్రతీకగా నిలిచారు.అంబేద్కర్‌కు ఎంతో ప్రాధాన్యమిచ్చిన ప్రధానిఢిల్లీలో అంబేద్కర్ స్మారకం, లండన్‌లోని ఆయన నివాసానికి జ్ఞాపక చిహ్నం, జనపథ్‌లోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రం.. ఇవన్నీ మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు. అంబేద్కర్ జీవితం, తత్వానికి ప్రతీక అయిన అయిదు ప్రధాన స్థలాల సమాహారంగా 'పంచతీర్థ్'ను అభివృద్ధి చేయడం గొప్ప విషయమని అంబేద్కర్ వాదులు చెబుతున్నారు. 2015లో 'సంవిధాన్ దివస్'ను ప్రకటించడం ద్వారా రాజ్యాంగ నిర్మాతకు గౌరవం ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించేలా చేశారు.అంబేద్కర్ గురించి మోదీ ప్రత్యేక విశ్లేషణబాబాసాహెబ్ అంబేద్కర్‌ను దేశంలోని ప్రధాన ఆర్థిక ఆలోచనాపరుల్లో ఒకరిగా మోదీ తరచూ ప్రస్తావిస్తుంటారు. 2015లో దళిత పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన ఆర్థిక రచనలు.. నేటి ఆర్థిక సవాళ్లకు మార్గనిర్దేశకాలు అన్నట్లు వ్యాఖ్యానించారు. అదే దృక్పథం ఎఎస్ఐఐఎమ్‌పీఎం%-%అజయ్ (2021) వంటి పథకాల రూపంలో ప్రతిఫలిస్తోంది. ఎస్సీ, ఓబీసీ వర్గాల సాధికారతకు 127వ రాజ్యాంగ సవరణతో రాష్ట్రాలకు తిరిగి అధికారాలు ఇవ్వడం, అలాగే 370వ ఆర్టికల్ రద్దుతో జమ్మూకాశ్మీర్‌లోని పేద, అణగారిన వర్గాలకు సమాన అవకాశాలు తెరవడం అంబేద్కర్ చూపించిన మార్గాల దిశగా చేపట్టిన నిర్ణయాలుగానే భావిస్తున్నారు.అంబేద్కర్ ఆశయాలకు ప్రత్యేక రూపంఅంబేద్కర్ విలువలు స్మరణకే పరిమితం కాకుండా.. అభివృద్ధి, గౌరవం, సమాన అవకాశాల రూపంలో ప్రజలకు చేరేలా మోదీ పాలన కృషి చేస్తోందని విశ్లేషకులు అంటున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు కన్న 'సమానత భారతం' వైపు దేశం అడుగులు వేస్తోందనే సందేశం.. ఈ మహాపరినిర్వాణ దినాన ప్రత్యేకంగా ప్రతిధ్వనిస్తోంది.

# సెంటిమెంట్‌పై సెటిల్‌మెంట్లా

శ్రీవారి కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో రాజీ ఏమిటి?ఇంతకంటే మహా పాపం ఉంటుందా?
బాబాయ్ హత్యనే సెటిల్ చేద్దామని చూశారు
వారే ఇప్పుడు పరకామణిపైనా మాట్లాడుతున్నారు
దేవుడి హుండీ సొమ్ము చోరీ చేయడం చిన్న తప్పా?
భక్తుల మనసు గాయపడేలా జగన్ వ్యాఖ్యలు
దేవుడన్నా, భక్తుల మనోభావాలన్నా ఆయనకు లెక్కలేదు
రాజధానిపై కొందరికి కడుపు మండుతోంది
కోకాపేటకు మించిన అభివృద్ధిని అమరావతిలో చూస్తారు
మీడియా ప్రతినిధులతో భేటీలో చంద్రబాబు వ్యాఖ్యలు



**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు 6 "బాబాయ్ హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీ వ్యవహారాన్ని కూడా సెటిల్ చేయాలని చూశారు. ఇంతకంటే ఘోరమైన విషయం ఉంటుందా? భక్తుల సెంటిమెంట్ విషయంలో సెటిల్‌మెంట్లు ఏమిటి?" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. శ్రీవారి పరకామణి చోరీ వ్యవహారం చిన్న దొంగతనం అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు భక్తుల మనసులను గాయపరిచాయన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియాతో జరిపిన ఇష్టాగోష్ఠిలో మాజీ సీఎం జగన్‌పై చంద్రబాబు విరుచుకుపడ్డారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని, ఏడుకొండలస్వామి భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని, ఆలయాల పవిత్రత అన్నా లెక్కలేదని మండిపడ్డారు. "దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు వెనక్కి కట్టాడు కదా.. తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. దేవుడి సొమ్మును చోరీ చేస్తే అది కూడా తప్పుకాదన్నట్లు సమర్థించేవారిని ఏమనాలి?. తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రతి అంశం భక్తుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉంది. అలాంటి సున్నితమైన అంశాలను కూడా సెటిల్ చేశామన్నట్లు తేలిగ్గా మాట్లాడుతుండటం దారుణం." అని చంద్రబాబు అన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు..

"రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. నెల్లూరు, విజయనగరం వంటి జిల్లాలు ప్రశాంతతకు మారుపేరుగా ఉండేవి. అక్కడ ఎలాంటి అధికారిని ఎస్పీగా నియమించినా సరిపోయేది. కానీ గత పాలకుల వల్ల ఈ జిల్లాల్లో కూడా నేరస్థులు తయారయ్యారు. నెల్లూరు లాంటి చోట లేడీ డాన్లను తయారుచేశారంటే .. ఐదేళ్లలో ఎలాంటి పాలన సాగిందో అర్థం చేసుకోవచ్చు. అన్నింటినీ ప్రక్షాళన చేసుకుంటూ వస్తున్నాం. నేరస్థులను ఏరివేస్తాం. రౌడీలను అణచివేస్తాం. కూటమి అధికారంలోకి వచ్చేనాటికి, ఇప్పటికీ పరిస్థితిలో చాలా మార్పు వచ్చింది."

కొందరికి కడుపు మండుతోంది

"రాజధాని రైతులు, రాజధాని నిర్మాణ అంశాలపై సమస్యలన్నీ పరిష్కరిస్తున్నాం. రాజధాని రైతులతో నేను సమావేశమయ్యాక మంచి ఫలితాలు వస్తున్నాయి. రెండో దశ భూసమీకరణకు కూడా రైతులు సంతోషంగా ముందుకొస్తున్నారు. ఇది మంచి పరిణామం. కానీ, రాజధాని రైతులు, ప్రభుత్వం సంతోషంగానే ఉండటం కొందరికి కడుపు మంట గా ఉంది. తెలంగాణలోని హైటెక్ సిటీ, కోకాపేట వంటి ప్రాంతాలు ఒకప్పుడు కొండలు. ఆ కొండల్లో ఇప్పుడు రూ.కోట్ల వాన కురుస్తోంది. భవిష్యత్తులో అమరావతి అంతకుమించి అభివృద్ధి చెందుతుంది."

విద్యార్థులకూ పార్టనర్‌షిప్ సమ్మిట్

"మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) అనేది ఒక బ్రాండ్‌గా మారింది. విద్యాశాఖలో తీసుకొస్తున్న మార్పులు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఈ కార్యక్రమాల్లో మండల స్థాయి పార్టీ నాయకులు భాగస్వాములు కావాలి. పిల్లలను కూడా ప్రోత్సహించాలి. విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు 'స్కూల్ ఇన్నోవేటర్స్ పార్టనర్‌షిప్ సమ్మిట్' పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. దీన్ని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ భాగస్వామ్యంతో నిర్వహించనున్నాం. విదేశాల్లో చదవాలని ఆశపడే విద్యార్థులకు 4 శాతం వడ్డీతో రుణాలు ఇస్తాం."

## పవన్ సీఎం అవుతారని బలంగా నమ్మానన్న ఉండవల్లి



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అవుతారని తాను బలంగా విశ్వసించానని, కానీ ఆయన చేసిన తాజా వ్యాఖ్యలు తనను తీవ్ర నిరాశకు గురిచేశాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. "కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలింది" అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఉండవల్లి పవన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. "డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తి అలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత అనుచితం. పవన్ ఇలా మాట్లాడటం బాధాకరం. నేను సీఎం అవుతాడని నమ్మిన వ్యక్తి నుంచి ఇలాంటి వ్యాఖ్యలు వినాల్సి రావడం నిజంగా దురదృష్టకరం" అని ఉండవల్లి ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా ఉండవల్లి విమర్శలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు ఆకర్షిస్తున్న చంద్రబాబు తన సొంత వ్యాపారాలను, నివాసాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు మార్చడం లేదని నిలదీశారు.టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కేవలం వైసీపీని ఓడించాలనే ఏకైక లక్ష్యంతోనే ఏర్పడిందని, అందుకే విజయం సాధించిందని ఉండవల్లి విశ్లేషించారు. ఈ పొత్తు ఎంతకాలం కొనసాగుతుందో చూడాలని ఆయన వ్యాఖ్యానించారు.

# పొట్టేపాలెం బ్రిడ్జి నిర్మాణ పనులు,,, త్వరలో ప్రారంభం

**నమస్తే హైదరాబాద్ :** నెల్లూరు గ్రామీణ నియోజకవర్గం ప్రజల దశాబ్దాల కల తీరనుంది. ఏళ్ల నాటి నిరీక్షణకు తెరదించుతూ పొట్టేపాలెం బ్రిడ్జి నిర్మాణం మొదలు కానుంది. ఈ విషయాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. ఏళ్ల నాటి కలకు త్వరలోనే స్వస్తి పలుకుతామన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి .. పొట్టేపాలెం బ్రిడ్జికి జనవరి 5వ తేదీన శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. శనివారం రోజున ఎమ్మెల్యే ఆఫీసులో కోటంరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా జనవరి 5న పొట్టేపాలెం బ్రిడ్జికి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. ఐదు కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. శంకుస్థాపన చేసిన తర్వాత 8 నెలల్లోనే వంతెన నిర్మాణం పూర్తి చేసి.. ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. అలాగే పొట్టేపాలెం కలుజు మీద వంతెన నిర్మాణం పూర్తయ్యే లోపు.. ములుముడి వద్ద కూడా బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. మరోవైపు పొట్టేపాలెం కలుజు వద్ద వంతెన నిర్మించాలని స్థానికులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. అయితే వారి కోరిక మాత్రం నెరవేరలేదు. అయితే ఇటీవల ఈ దిశగా అడుగులు పడ్డాయి. పొట్టేపాలెం బ్రిడ్జి నిర్మాణానికి సాంకేతిక అనుమతులు కూడా ప్రభుత్వం నుంచి మంజూరయ్యాయి. దీంతో జనవరి ఐదో తేదీన శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. పొట్టేపాలెం కలుజు మీదుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంతో సహా మూడు నియోజకవర్గాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అలాగే అనేక గ్రామాలకు వెళ్లాలన్నా ఇదే మార్గం. అయితే వర్షాకాలంలో పొట్టేపాలెం కలుజు వద్ద నీరు నిలుస్తూ ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడ వంతెన నిర్మంచాలని కొన్నేళ్లుగా కోరుతున్నారు.

అయితే 2024 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే వంతెన నిర్మిస్తామని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. చంద్రబాబు వద్ద కూడా ఈ విషయాన్ని ప్రస్తావించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ



పొట్టేపాలెం వంతెన నిర్మాణానికి సాంకేతికపరమైన అనుమతులు మంజూరు చేశారు. రూ. 5 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ జరుగుతోంది. టెండర్లు ఖరారు చేసి జనవరి 5న బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

పొట్టేపాలెం బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే, మూడు నియోజకవర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది. వాహనదారుల సమస్యలు తీరి.. రాకపోకలు సులభతరమవుతాయని అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో జనవరిలో శంకుస్థాపన చేసి 8 నెలల్లోగా పొట్టేపాలెం బ్రిడ్జిని ప్రజలకు అంకితం చేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్తున్నారు. గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు.

# గిరిజనుల జీవనోపాధికి కొత్త దిశలు..

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలు



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కల్యాణ్, అడవి మీద ఆధారపడి జీవిస్తున్న గిరిజన సముదాయాల శ్రేయస్సు కోసం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాంతాల్లో నివసించే గిరిజనులకు జీవనోపాధి అవకాశాలను విస్తరించాలని, వారి ఆదాయ మార్గాలను బలోపేతం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ చర్యలు అమలులో రావడం వల్ల గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, పేదరికాన్ని తగ్గించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, స్థానిక వనరులను ఉపయోగించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించాలని ఒత్తిడి చేశారు. ఈ సూచనలు గ్రామీణాంధ్రలో ఒక కొత్త ఆర్థిక తొలిపాటును నిర్మించేలా ఉన్నాయి.అటవీ ఉత్పత్తుల ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ వ్యవస్థలను మరింత బలపడేలా తీర్చిదిద్దాలని పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. గిరిజనులు సేకరించే అటవీ సంపదను సరైన ప్రాసెసింగ్ ద్వారా విలువైన ఉత్పత్తులుగా మార్చి, మార్కెట్‌లో అమ్మకానికి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఇలా చేస్తే, వారి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని, మధ్యవర్తుల పాత్రను తగ్గించి నేరుగా లాభాలు చేరువర్గులకు అందుతాయని ఆయన వివరించారు. ఈ వ్యవస్థలో స్థానిక సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాల పాత్రను పెంచాలని కూడా ఆదేశించారు. ఇది గిరిజన ఆర్థిక సాధికారతకు మరో ముఖ్యమైన అడుగుగా మారుతుంది. ఉద్యాన పంటల అభివృద్ధికి ఉపాధి హామీ పథకాన్ని ఎలాంటి లోపాలు లేకుండా లింక్ చేయాలని డిప్యూటీ సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాల్లో ఉద్యానవత్తు పంటలు పెంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయ మార్గాలు ఏర్పడతాయని, ఈ పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+ూా%) కింద ఈ పంటల సాగును ప్రోత్సహించడం వల్ల రైతులకు అదనపు కొనుగోల్ హక్కులు, శిక్షణ అవకాశాలు కల్పించవచ్చని సూచించారు. ఇలాంటి చర్యలు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చక్రాన్ని బలోపేతం చేస్తాయని, గిరిజనులు స్వయం సమృద్ధిపథంలో పయనిస్తారని ఆయన ఆశించారు.అటవీ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చడం ద్వారా యువతకు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించాలని పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ ప్రాంతాల్లో సినిమాలు, సీరియల్స్ షూటింగ్‌లకు అనుకూల వాతావరణాన్ని ఏర్పరచడం, అనుమతుల ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. ఇది స్థానిక యువతకు టెక్నికల్, లాజిస్టిక్ ఉద్యోగాలు అందించి, పర్యాటక ఆదాయాన్ని పెంచుతుందని ఆయన విశ్లేషించారు. అలాగే, ఈ ప్రాంతాల సహజ అందాలను ప్రచారం చేసి, ఎకో-టూరిజం మోడల్‌ను అమలు చేయాలని కూడా ఆదేశించారు. ఈ చర్యలు గిరిజన సమాజాన్ని మాత్రమే కాక, మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊరటనిస్తాయని ఆయన నమ్మకంగా చెప్పారు.అటవీ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చడం ద్వారా యువతకు కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించాలని పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ ప్రాంతాల్లో సినిమాలు, సీరియల్స్ షూటింగ్‌లకు అనుకూల వాతావరణాన్ని ఏర్పరచడం, అనుమతుల ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. ఇది స్థానిక యువతకు టెక్నికల్, లాజిస్టిక్ ఉద్యోగాలు అందించి, పర్యాటక ఆదాయాన్ని పెంచుతుందని ఆయన విశ్లేషించారు. అలాగే, ఈ ప్రాంతాల సహజ అందాలను ప్రచారం చేసి, ఎకో-టూరిజం మోడల్‌ను అమలు చేయాలని కూడా ఆదేశించారు. ఈ చర్యలు గిరిజన సమాజాన్ని మాత్రమే కాక, మొత్తం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊరటనిస్తాయని ఆయన నమ్మకంగా చెప్పారు.

# విద్యార్థులకు పండగలాంటి వార్త.... నిధులు కూడా మంజూరు

**నమస్తే హైదరాబాద్ :** చదువంటే.. పదుల్లో ర్యాంకులు, బండెడు పుస్తకాలు కాదు.. చదువుకు మార్కులే కొలమానం కాదు. చదువంటే మనిషి సంపాదించుకునే జ్ఞానం. సంఘ జీవిగా ఎలా మెదగాలో నేర్పే విజ్ఞానం. అయితే ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువంటే అర్థం మారిపోయింది. స్కూలుకు వెళ్లే చిన్నారులను చూస్తే.. విద్యార్థులా, బాల కార్మికులా అనే పరిస్థితి వస్తోంది. బరువుకు మించిన పుస్తకాలను మోస్తూ చిన్నారి బాల్యం వంగిపోతోంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఏపీ ప్రభుత్వం పాఠశాలల్లో నో బ్యాగ్ డే అమలు చేస్తోంది. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా శనివారం నో బ్యాగ్ డే అమలు చేయాలని ఎప్పుడో ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఇంకా పూర్తిగా అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలకు ఉపక్రమించింది.

పుస్తకాల మోత నుంచి విద్యార్థులకు వారంలో ఒక రోజు విముక్తి కలిగించేందుకు ఏపీ ప్రభుత్వం శనివారం రోజున పాఠశాలల్లో నో బ్యాగ్ డే అమలు చేస్తోంది. ఆ రోజున విద్యార్థులు అందరూ పాఠశాలల్లో ఆటపాటలతో అభ్యసన చేపట్టేలా కార్యక్రమాలు చేపడుతోంది. అయితే కొన్నిచోట్ల నో బ్యాగ్ డే అమలు కాకపోవటంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలు కోసం నిధులు మంజూరు చేసింది.ఈ నిధుల సాయంతో నో బ్యాగ్ డే అమలు కోసం కావాల్సిన పరికరాలు కొనుగోలు చేయనున్నారు. దీంతో ఇకపై ప్రతి శనివారం రోజున విద్యార్థులు బ్యాగులు లేకుండానే స్కూళ్లకు వెళ్లవచ్చు. నో బ్యాగ్ డే కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం రోజున ఒకటి, రెండో తరగతి విద్యార్థులకు పాడుకుందాం, సృజన, నటిద్దాం, మాట్లాడుకుందాం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.3 నుంచి 5వ తరగతి వరకూ.. సృజన, పరిశుభ్రం,



చదువుకుందాం, తోటకు పోదాం, విందాం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇక 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకూ విద్యార్థులతో సృజనాత్మకత, విద్య, వైజ్ఞానిక నమూనాల రూపకల్పన, ఆటపాటలు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నుంచి పాఠశాలలకునిధులు మంజూరయ్యాయి. ప్రాథమిక పాఠశాలలకు రూ.500, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు వేయి చొప్పున నిధులు మంజూరు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు

తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి, ఇప్పుడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం కంటే ఘోరం ఉంటుందాఅని చంద్రబాబు ప్రశ్నించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి చెల్లించాడు కదా, తప్పేముందని జగన్ వాదించడం అనైతికమని అన్నారు. భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి రూ.72 వేలు అనేది చిన్న మొత్తమే కావచ్చు, కానీ దేవుడి హుండీలో చోరీ చేయడం చిన్న తప్పా దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా అని చంద్రబాబు నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడటం ఘోరమని, జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని తెలిపారు.



# సినిమా



## ఎందుకని ఆయన ఒక్కడే..!!

సుడిగాలి సుధీర్.. జబర్దస్త్ ద్వారా కమెడియన్ గా ప్రేక్షకులను మనస్సులో స్థానం సంపాదించుకున్నాడు. జబర్దస్త్ కంటే ముందు మ్యాజిక్ షోస్ ద్వారా పాపులర్ అయిన సుధీర్ ఆతర్వాత జబర్దస్త్ లోకి అడుగుపెట్టాడు. ఆతర్వాత మెల్లగా టీమ్ లీడర్ అయ్యింది తన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. అలాగే సినిమాల్లోనూ ఛాన్స్ లు అందుకున్నాడు. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన సుధీర్ ఆతర్వాత హీరోగా మారాడు. సుదీర్ హీరోగా వేర్ ఈజ్ విద్యా బాలన్ , నేనోరకం, సాఫ్ట్‌వేర్ సుధీర్, 3 మంకీస్, జ, కోతల రాయుడు, వాంటెడ్ పండుగాడ్, కాలింగ్ సహస్ర వంటి సినిమాల్లో నటించాడు. ఇక ఇప్పుడు గోట్ అనే సినిమాతో పేక్షకుల ముందుకు రానున్నాడు. చిత్రాన్ని జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్‌లో మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. చాలా రోజులుగా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మధ్య ఓ వివాదంలోనూ ఇరుక్కున్నాడు సుధీర్. ఇదంతా పక్కన పెడితే సోషల్ మీడియాలో సుధీర్ కు మంచి క్రేజ్ ఉంది. స్టార్ హీరోలకు సామానంగా సుధీర్ కు ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇక సుధీర్ కూడా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటాడు. తన సినిమాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటూ ఉంటాడు. ఇదిలా ఉంటే ఇన్ స్టాగ్రామ్ లో సుధీర్ ను చాలా మంది ఫాలో అవుతున్నారు. 1.4 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. అయితే సుదీర్ మాత్రం ఒకే ఒక్కరిని ఫాలో అవుతున్నాడు. అది ఎవరినో తెలుసా.. సుధీర్ ఇన్ స్టాలో మెగాస్టార్ చిరంజీవిని ఒక్కరిని మాత్రమే ఫాలో అవుతున్నాడు. సుధీర్ కు చిరంజీవి అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.





## ఈ విషయాలు తెలిస్తే అస్సలు వదలరు..

వంటకాలకు అద్భుతమైన రుచిని, సువాసనను ఇచ్చే కొత్తిమీర.. కేవలం గార్నిష్ వస్తువు మాత్రమే కాదు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఒక శక్తివంతమైన హెర్బ్. ముఖ్యంగా కొత్తిమీర ఆకులు, వాటి విత్తనాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కొత్తిమీరను ఆహారంలో భాగంగా చేసుకోవడం లేదా కొత్తిమీర నీరు తాగడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బరువు తగ్గడంలో దాని పాత్ర గురించి తెలుసుకుందాం.

రక్తంలో చక్కెర నియంత్రణ: కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వలన ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచిది.

గుండె, మెదడు, చర్మ ఆరోగ్యం: దీనిలోని పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మెదడు పనితీరుకు తోడ్పడతాయి. యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి.

ఇన్ఫెక్షన్ల నివారణ: కొత్తిమీర నీరు తాగడం వలన సాల్మోనెల్లా వంటి హానికరమైన సూక్ష్మక్రిములతో పోరాడటానికి శరీరం సిద్ధమవుతుంది. ఇది ఆహారం ద్వారా వచ్చే అనారోగ్యాలు, ఇతర ఇన్ఫెక్షన్లను నివారించడంలో మంచిది.

బరువు తగ్గడంలో కొత్తిమీర పాత్ర

బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి కొత్తిమీర ఒక గొప్ప సహజ ఔషధంలా పనిచేస్తుంది.

జీర్ణక్రియ మెరుగు: బరువు తగ్గడానికి మంచి జీర్ణక్రియ చాలా అవసరం. కొత్తిమీర నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది.

మెరుగైన జీవక్రియ: కొత్తిమీర నీరు తాగడం వలన శరీర జీవక్రియ రేటు మెరుగుపడుతుంది. దీని ఫలితంగా కేలరీలను వేగంగా కరిగించుకోవడానికి సహాయపడుతుంది. ఇది సులభంగా బరువు తగ్గడానికి దారితీస్తుంది.

ఆకలిని తగ్గిస్తుంది: కొత్తిమీర నీరు తాగడం వలన ఆకలి తగ్గుతుంది. దీనిని తాగడం ద్వారా మీరు అధిక కేలరీల ఆహారాలు మరియు స్నాక్స్ తీసుకోవడం తగ్గిపోతుంది. తద్వారా బరువును సమర్థవంతంగా నియంత్రించుకోవచ్చు.

కొవ్వు తొలగింపు: కొత్తిమీర శరీరంలో పేరుకుపోయిన అనవసరమైన కొవ్వును తొలగించడానికి సహాయపడుతుంది.

కొత్తిమీర గింజల ప్రత్యేకత

కొత్తిమీర ఆకులే కాకుండా కొత్తిమీర గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిలో చాలా ఫైబర్ ఉంటుంది. వీటిని తినడం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. ఆకలి తగ్గుతుంది. ఇది కూడా పరోక్షంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

కొత్తిమీర ఆకులు, విత్తనాలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీరు అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ముఖ్యంగా కొత్తిమీర నీటిని క్రమం తప్పకుండా తాగడం ద్వారా మీ బరువు తగ్గించే లక్ష్యాన్ని త్వరగా చేరుకోవచ్చు.

## ఒంట్లో వేడి పుట్టించే సూపర్ డ్రింక్స్



## చలికాలంలో రోజూ తాగితే ఎంత హాయో..

శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే చలి వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. దీంతో మన శరీర రోగనిరోధక శక్తి తగ్గుతుంది. దాని వల్ల మనం త్వరగా సీజనల్ వ్యాధుల భారీన పడుతాం. కాబట్టి ఈ వ్యాధుల నుంచి మనల్ని మనం రక్షించుకొని.. శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు కొన్ని పానియాలు తీసుకోవాల్సి ఉంటుంది. అవి మీ శరీరాన్ని వెచ్చగా ఉంచడంతో పాటు ఆరోగ్యంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి.

చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచే పానీయాలు ఇవే

అల్లం, పసుపు టీ: అల్లం, పసుపుతో తయారు చేసిన టీ తాగడం వల్ల.. అది మన శరీరాన్ని లోపలి నుండి వేచ్చగా ఉంచుతుంది. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దాంతో పాటు జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులను దూరం చేస్తుంది. కాబట్టి ఈ శీతాకాలంలో ఈ టీ తాగండి.

పసుపు పాలు: పసుపు పాలు శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా, దగ్గు, జలుబు వంటి సమస్యలను దూరంగా ఉంచడంలో సహాయపడుతాయి. జలుబు వల్ల కలిగే ఛాతీ నొప్పిని కూడా ఇది తగ్గిస్తుంది. కాబట్టి రోజూ ఉదయం లేదా.. రాత్రి పడుకునే ముందు వీటిని తాగడం ఎంతో ఉత్తమంగా ఉంటుంది.

జీలకర్ర నీరు: శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి జీలకర్ర నీరు కూడా మంచి ఎంపిక. జీలకర్ర నీటిని తయారు చేయడానికి, ఒక టీస్పూన్ జీలకర్రను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. మరుసటి రోజు ఆ నీటిని మరిగించి త్రాగాలి. ఇలా చేయడం ద్వారా మనం ఎంతో ఆరోగ్యంగా కూడా ఉండవచ్చు.

బెల్లం, జీలకర్ర నీరు: శీతాకాలంలో మీ శరీరాన్ని లోపలి నుండి వెచ్చగా ఉంచడానికి, శరీర బలాన్ని కాపాడుకోవడానికి మీరు బెల్లం, జీలకర్ర నీరు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. అంతేకాదు ఈ నీరు జీవక్రియను మెరుగుపర్చడంతో పాటు బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

## గిల్ ఫిట్‌నెస్ పరీక్షలో విజయం..

భారత క్రికెట్ టీమ్‌కు ఒక మంచి పుర్తి తెలిసింది. టెస్ట్ మరియు %ాణ×% ఫార్మాట్‌లలో కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న షుభ్‌మాన్ గిల్, తాజాగా గాయం నుంచి పూర్తిగా కోలుకున్నారు. దక్షిణాఫ్రికా పర్యటన సమయంలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో గాయపడిన గిల్, ఆ తర్వాత రెండో టెస్టు మరియు %ాణ×% సిరీస్‌లకు దూరంగా ఉండటం తెలిసింది. ఈ గాయం కారణంగా టీమ్ మేనేజ్‌మెంట్‌కు కొంత ఇబ్బంది కలిగించినప్పటికీ, గిల్ యొక్క తీవ్రమైన పునరావృత్తి ప్రయత్నాలు ఇప్పుడు ఫలితాలు ఇస్తున్నాయి. క్రీడా వర్గాల సమాచారం ప్రకారం, గిల్ యొక్క మానసిక ధైర్యం మరియు శారీరక కృషి ఈ కోలుకోవడానికి ముఖ్య కారణాలుగా నిలిచాయి.

%దీజజ×% సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా నిర్వహించిన ఫిట్‌నెస్ పరీక్షల్లో గిల్ పూర్తి మార్కులు సాధించారు. ఈ సంస్థ జారీ చేసిన అధికారిక ఫిట్‌నెస్ సర్టిఫికెట్, గిల్ యొక్క పూర్తి ఆరోగ్యాన్ని ధృవీకరిస్తోంది. గాయం తర్వాత అనుసరించిన రిహాబ్ ప్రోగ్రామ్‌లో ఫిజియోథెరపీ, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ మరియు మెడికల్ మానిటరింగ్‌లు కీలక పాత్ర పోషించాయి. మెడికల్ టీమ్, గిల్‌ను బహుళ దశల పరీక్షలకు గురిచేసి, అతడి శరీరం మరోసరి మ్యాచ్‌లకు సిద్ధమేనని నిర్ధారించింది. ఈ సర్టిఫికెట్ జారీతో గిల్ యొక్క కెప్టెన్సీ బాధ్యతలు మరింత బలపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఈ నెల 9వ తేదీ నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న 20 సిరీస్‌కు గిల్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటారు. ఈ సిరీస్ భారత్ 20 వరల్డ్ కప్ సన్నాహకాలంగా పరిగణించబడుతోంది, కాబట్టి గిల్ యొక్క తిరిగి వచ్చే దృశ్యం టీమ్ మోరాల్‌ను గణనీయంగా పెంచుతుంది. గాయం కారణంగా మిస్ అయిన మ్యాచ్‌లు గిల్‌కు మరింత ఉత్సాహాన్ని కలిగించాయని, అతడు ప్రాక్టీస్ సెషన్‌లలో అసాధారణ ప్రదర్శన చూపిస్తున్నాడని కోచింగ్ స్టాఫ్ వెల్లడి చేసింది. 20 ఫార్మాట్‌లో గిల్ యొక్క ఆక్రమణాత్మక బ్యాటింగ్ స్టైల్, టీమ్‌కు గొప్ప బూస్ట్‌గా మారనుంది. ఈ సిరీస్‌లో అతడి ప్రదర్శన, భవిష్యత్ టూర్నమెంట్‌లకు మార్గదర్శకంగా ఉంటుందని అంచనా.

గిల్ యొక్క తిరిగి వస్తున్నారనే వార్త, భారత క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఈ గాయం అనుభవం, గిల్‌కు మరింత అనుభవాన్ని, ధైర్యాన్ని చేకూర్చిందని నిపుణులు చెబుతున్నారు. యొక్క మెడికల్ సపోర్ట్ వ్యవస్థ ప్రస్తుతం అతి శ్రేష్ఠ స్థాయిలో ఉందని, ఇలాంటి సందర్భాల్లో ఆటగాళ్లను త్వరగా కోలుకోనివ్వడంలో సహాయపడుతోందని తెలుస్తోంది. దక్షిణాఫ్రికా 20 సిరీస్ తర్వాత, గిల్ టెస్ట్ మరియులలో కూడా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చని ఆశలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా, ఈ అప్‌డేట్ భారత క్రికెట్‌కు ఒక సానుకూల సంకేతంగా మారింది.



## ఇండియా బౌలింగ్ సంక్షోభం ఎందుకు? రవి శాస్త్రి షాకింగ్ కామెంట్స్..!

సౌత్ ఆఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో టీమ్ ఇండియా బౌలింగ్ యూనిట్ తీవ్రంగా డౌన్ అవుతోంది. హోస్ట్ టీమ్ బ్యాటింగ్ లైనప్‌ను అడ్డుకోవడంలో ఇండియన్ పేసర్లు, స్పిన్నర్లు ఏమీ చేయలేకపోతున్నారు. మ్యాచ్‌లలో హై స్కోరింగ్ ట్రెండ్ కనిపిస్తుండగా, బౌలర్లు రన్‌లు లీక్ చేస్తూ జట్టును ఆడ్డంలో పడేస్తున్నారు. ఈ సమస్యలు ఇండియా ఓపెనింగ్ బ్యాటింగ్‌కు మద్దతుగా ఉన్నప్పటికీ, బౌలింగ్ లోపాలు సిరీస్ ఫలితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. మాజీ కోచ్ రవిశాస్త్రి ఈ విషయంపై తన అభిప్రాయాన్ని బహిర్గటించారు.

జస్ప్రీత్ బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై రవిశాస్త్రి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. “బుమ్రా అసలైన గ్రేట్ బౌలర్. అతని సామర్థ్యాన్ని సరిగ్గా ఉపయోగించుకోవాలంటే జట్టు మేనేజ్‌మెంట్‌కు మెరుగైన మెదడు అవసరం” అంటూ పరోక్షంగా విమర్శించారు. బుమ్రా లాంటి ప్రపంచ స్థాయి పేసర్‌ను సరైన సమయంలో డెప్లాయ్ చేయకపోవడం జట్టు వైఫల్యానికి కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో విస్తృత చర్చనీయాంశమైంది. రవిశాస్త్రి మాజీ కోచ్‌గా ఇండియా జట్టును గైడ్ చేసిన అనుభవం ఆయన అభిప్రాయాలకు బలం చేకూర్చుతోంది.

ఇంగ్లండ్ టూర్‌లో బుమ్రా మూడు టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడటం ఆసక్తికరం. ఆ టూర్‌లో అతను అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చేసి జట్టుకు కీలకంగా నిలిచాడు, కానీ తర్వాతి మ్యాచ్‌ల నుంచి రెస్ట్‌కు గురయ్యాడు. ఈ నిర్ణయం బుమ్రా ఫిట్‌నెస్‌ను కాపాడటానికి తీసుకున్నదని అధికారులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత సౌత్ ఆఫ్రికా వన్డే సిరీస్‌లో అతను రెస్ట్‌లో ఉండటం జట్టు బౌలింగ్ బ్రిడ్జ్‌ను బలహీనపరుస్తోంది. బుమ్రా లేకుండా ఇతర పేసర్లు ఒత్తిడికి లొంగిపోతున్నారు.

ఈ సంఘటనలు ఇండియా క్రికెట్ బోర్డు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. బుమ్రా వంటి స్టార్ ప్లేయర్‌ను సరైన సమయంలో ఉపయోగించకపోతే, జట్టు భవిష్యత్తు పోటీల్లో ఇబ్బందులు ఎదుర్కొంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రవిశాస్త్రి వ్యాఖ్యలు మేనేజ్‌మెంట్‌ను పునర్విచారణకు గురిచేస్తాయని అంచనా. సిరీస్ మిగిలిన మ్యాచ్‌ల్లో ఇండియా బౌలర్లు మెరుగుపడాలంటే, బుమ్రా వంటి ఆస్తులను సమర్థవంతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..